**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

తేది: 08.05.2025 సమయం:13.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. ఆపరేషన్ సిందూర్ నేపధ్యంలో న్యూఢిల్లీలో ఈరోజు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.

2. ఆపరేషన్ సిందూర్ నేపధ్యంలో అత్యవసర సేవల సిబ్బంది సెలవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.

3. విద్యా, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

4. ములుగు జిల్లా , వాజేడు మండలంలో ఈ ఉదయం మందుపాతర పేలి ముగ్గురు పోలీసులు మరణించారు. మరికొందరు గాయపడ్డారు.

## GOVT ALL PARTY MEETING

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పార్లమెంటులో ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రభుత్వం సిందూర్ ఆపరేషన్ గురించి వివరిం చింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , హోం మంత్రి అమిత్ షా , విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ , బిజెపి అధ్యక్షుడు జె పి నడ్డా , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే , లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రామ్ గోపాల్ యాదవ్ , టిఎంసి నాయకుడు సుదీప్ బందోపాధ్యాయ , డిఎంకె

నాయకుడు టి ఆర్ బాలు , కేంద్ర మంత్రి చిరాగ్ పా శ్వాన్, జెడి (యు) నాయకుడు సంజయ్ ఝా, ఎన్‌సిపి (ఎస్పీ) నాయకుడు సుప్రియా సులే , శివసేన నాయకుడు శ్రీకాంత్ షిండే తదితరులు ఈ సమావేశానికి హాజర య్యారు. పార్టీలకు అతీతంగా నాయకులు ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఉగ్రవాదులపై సాయుధ దళాల చర్య గర్వ పడేలా ఉందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తరువాత ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా ప్రతిపక్షం మద్దతు ఇచ్చి న సంగతి తెలిసిందే.

**NSD**

**సెలవులు రద్దు ..సీఎం**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అత్యవసర సేవల సిబ్బంది సెలవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.పోలీస్ సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లోనో, వైద్య అవసరాల కోసం తప్ప సెలవు మంజూరు చేయవద్దని డీజీపీ కార్యాయం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ లోని కమాండర్ కంట్రోల్ సెంటర్ లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. మూడు కమి షనరేట్ల పరిధిలోని సీసీ కెమెరాలను కంట్రోల్ కమాండ్ సెంటర్ తో అనుసంధానించాలని, జిల్లా కేంద్రాలు, సునిశిత ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని అన్నారు. తప్పుదారి పట్టించే పోస్టులను నియంత్రించేలా సామాజిక మాధ్యమాలపై దృష్టిసారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
**ప్రెస్ నోట్...డెస్క్**

## KHAMMAM

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా , వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మంలో 135 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వైద్య కళాశాల భవన సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఆరోగ్య శాఖకు ఈ

ఒక్క ఏడాది 11 వేల 482 కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ప్రతిచోట కూడా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను అందుబాటులకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పట్టించుకోని రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులను తమ ప్రభుత్వం చెల్లిస్తోందని తెలి యజేశారు. ఉద్యోగుల అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం ముందుంటుందని, అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఉద్యోగులు సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర పాఠశాలల భవనాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , దామోదర రాజనర్సింహ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎం.ఎస్.ఎం/పిటిసి, ఖమ్మం**

**పొంగులేటి**

ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలన పరిష్కరించి రైతులకు అండగా నిలుస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పేదలందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచిత వైద్యం , 500 రూపాయలకే వంటగ్యాస్ పంపిణీ చేస్తోందని తెలిపిరు. భద్రాచలంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భోజనశాల , అంతర్గత రహదారులు, డ్రైనేజీ పనులకు మంత్రి గత రాత్రి శంకుస్థాపన చేశారు.

**సౌండ్ బైట్ ... పొంగులేటి**

కాగా... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్న సంగతిని గుర్తు చేశారు. భవిషత్యత్ లో ఎదురయ్యే పరిణాల పట్ల స్పందించే తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులకు ఇప్పటికే దిశానిర్దే షం చేశారని

శ్రీనివాసరెడ్డి చెప్పారు.

పీటీసీ, భద్రాద్రి

**స్కిల్**

హైదరాబాద్ సహా దేశంలోని అయిదు జాతీయ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల్లో కొత్తగా 50 వేల మందికి శిక్షణ ఇవ్వాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావ కాశాలు కల్పించడం ముఖ్య ఉద్దేశమని నిన్న జరిగిన మంత్రి వర్గ సమావేశం పేర్కొంది.ఆ మేరకు హైదరాబాద్ , చెన్నై, భువనేశ్వర్,కాన్పూర్, లూధియానాల్లోని సంస్థల్లో శిక్షణ ఇప్పించాలని నిర్ణయించింది. కాగా , హైదరాబా ద్ లోని జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థలో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచడం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో హైదరాబాద్ , సికింద్రాబాద్ లోని యువత పెద్ద సంఖ్యలో ప్రయోజనం పొందుతారని అన్నారు.

**డెస్క్**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**మందుపాతర**

ములుగు జిల్లా వాజేడులో మండలంలో ఈ ఉదయం మందుపాతర పేలిన దుర్ఘటనలో ముగ్గురు పోలీసులు మృతి చెందారు.పలువురు గాయపడ్డారు. ఆపరేషన్ కగార్ లో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు భద్రతా బలగాలు గాలింపు చేపట్టిన క్రమంలో ,మావోయిస్టులు మందుపాతర పేల్చి , పోలీసులపై కాల్పులు జరిపారు. దీంతో తెలంగాణ సరిహద్దులో ఉద్రిక్త

వాతావరణం నెలకొంది. ఈ సంఘటనపై పూర్తి సమాచారం అందవలసి ఉంది.

**సౌండ్ బైట్ ...**

**పీటీసీ....ములుగు**

**షీ టీంల అవగాహన**

మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించే వారిపై తమకు సమాచారం అందించాలని అసిఫాబాద్ సబ్ డివిజన్ షీ టీం ఇన్చార్జి స్వప్న సూచించారు. అసిఫాబాద్ మండలం బూరుగుడ ప్రాంతంలో ఉపాధి హామీ పనుల మహిళలకు ఆమె మహిళా రక్షణపై అవగాహన కలిగించారు. ఏ అవసరం కలిగినా 100 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

**పీటీసీ...అసిఫాబాద్**

## SIRCILLA:

తలసేమియా జన్యు పరమైన వ్యాధని , ఇది రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత చెప్పారు. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ.... ఈ వ్యాధితో ముఖ్యంగా చిన్నపిల్లలు ఇబ్బంది పడతారని , ముందు జాగ్రత్త చర్యగా భార్యాభర్తలు జన్యుపరమైన పరీక్షలు, రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ అంశంపై డాక్టర్ రజిత ఆకాశవాణితో మాట్లాడుతూ....

**సౌండ్ బైట్ ... డాక్టర్ రజిత**

**పిటిసి, సిరిసిల్ల**

**పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు**

హైదరాబాద్, చాంద్రాయణగుట్టలోని అక్బర్ నగర్ ప్రాంతంలో నగరపాలక అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ , హైడ్రా సహాయంతో అనధికారంగా నిర్మించిన షాపులను

కూల్చివేశారు. ఈ చర్య ఉద్రిక్తతకు దారి తీసింది. కూల్చివేతలను నిరసిస్తూ స్థానికులు ప్రతిఘటించారు. నిరసనకారులు , పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ చర్యలకు వ్యతిరేకంగా AIMIM పార్టీకి చెందిన కార్పొరేటర్లు – హైడ్రా, మున్సిపల్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఎం.ఎస్.ఎం**

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం . తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.